





# ప్రజాజ్యోతి

## ఖమ్మం

శనివారం 23-3-2024 పేజీలు : 6


### నేటి నుండి నెమలి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తుల హాజరు

5

### లేఅవుట్ అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం ప్రతినిధి మార్చి 22 ప్రజా జ్యోతి
టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.

4



# రేషన్.. బహుదూరం

- రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు తంటాలు
- కొత్త గ్రామ పంచాయతీల్లో ఏర్పాటుకు నోచుకోని దుకాణాలు
- కాగితాలకే పరిమితమైన ప్రతిపాదనలు

**ఖమ్మం :** మార్చి 22: జిల్లాలోని గ్రామపంచాయతీ కొత్తగా ఏర్పడి 5ఏళ్లు గడుస్తోంది. అక్కడ 600పైనే జనాభా నివస్తున్నారు. అయితే రేషన్‌షాపు అక్కడ లేక పోవ డంతో పాత గ్రామపంచాయతీ 3కి.మీ. దూరంలో ఉన్న గూడెం గ్రామానికి వెళ్లి ప్రతీనెలా రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సరకులు తెచ్చుకునేందుకు వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటువాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. కొత్తగా రేషన్‌షాపు ఇక్కడే ఏర్పాటు చేస్తే తమకు ఇబ్బందులు ఉండవని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ విషయం ఇదివరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కొత్తగా జీపీ ఏర్పాటు చేశారే తప్ప సౌకర్యాలు కల్పించడంలో అధికార యంత్రాంగం, పాలకులు విఫలమయ్యారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. జిల్లాలో కొత్తగా ఏర్పడ్డ జీపీల పరిస్థితి ఇది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదకుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా రేషన్ సరఫరా ఇస్తుంది.

### కవితపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్టు చేశారు: ఎంపీ రవిచంద్ర

న్యాయవ్యవస్థపై సంపూర్ణ విశ్వాసముంది,కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారు: ఎంపీ రవిచంద్ర




2

# ఇద్దరు సీఎంల పని అయిపోయింది

- రేవంత్ భవిష్యత్తును కూడా ఊహించలేం - కూనంనేని సంచలన వ్యాఖ్యలు



ఖమ్మం మార్చి 22 ప్రజాజ్యోతి

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. ఇప్పటికే.. అధికారాన్ని చేజిక్కించుకుని జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలోని 17 స్థానాల్లో రెండంకెల స్థానాలను కైవసం చేసుకునేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ మేరకు ఆర్థిక బలం, బలగం ఉన్న నేతలకు టికెట్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే ఫస్ట్ లిస్టులో 4, మూడో లిస్టులో 5 పేర్లను ప్రకటించింది. అయితే, ఖమ్మం లోక్ సభ స్థానంలో పోటీచేసే అభ్యర్థిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు..

మిగతా 5లో...

# ఘనంగా ఎన్.ఆర్.ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం



ఖమ్మం కల్చరల్ మార్చి 22 ప్రజా జ్యోతి
ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఈరోజు ఉదయం 10 గంటలకు వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం స్వరూప రాణి అధ్యక్షత వహించారు ఈ రెండు సంవత్సరాల కాలం కాలంలో అసోసియేషన్ చేసిన కార్యక్రమాలు వివరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ తాత మధు హాజరై అసోసియేషన్ అవశ్యకత మరియు మన పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ రాబోయే కాలంలో అసోసియేషన్ ద్వారా పూర్తిస్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని అదేవిధంగా ఇతర దేశాల్లో ఉన్న మన పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసినారు ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రిపోర్ట్ ప్రవేశపెట్టి తదుపరి దానిపై చర్చలో పాల్గొని తన కమిటీ రిపోర్ట్ ని ఆమోదించడం జరిగింది తదుపరి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బత్తిని నీరజ ఉపాధ్యక్షులు %%.శ్రీనివాసరావు దుగ్గి లక్ష్మీ శ్రీ రాయల రవికుమార్ నెల్లూరు వీరబాబు కార్యవర్గ %జష్ట్రభ్అవఎం% హాజరై హాజరైనారు జనగణమన అధినాయక జయహే అనే జాతీయ గీతంతో వందన సమర్పణతో ఈ సమావేశాన్ని ముగించారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ఎన్నికల సమీక్ష సమావేశంలో ఆర్డీవో జి గణేష్



**బోనకల్, మార్చి 22, ప్రజాజ్యోతి:**
ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు సమన్వయంతో పని చేయాలని మధిర నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్,ఆర్డీవో గుంటుపల్లి గణేష్ అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం నందు మండలంలో గల నలుగురు సెక్టరోల్ ఆఫీసర్ల తో ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల గురించి పోలింగ్ బూత్లలో ఉండాల్సిన సౌకర్యాలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా% ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులకు తమ పనులు పట్ల పూర్తి అవగాహన ఉండాలని, సెక్టోరల్, పోలీసు అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని.దివ్యాంగులు, వయోవృద్ధులు, గర్భిణులకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్ సౌకర్యం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతి సెక్టోరల్ అధికారి తన రూట్‌ను పరిశీలించి సమస్యాత్మక షాడో పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వివరాలను తెలపాలని సూచించారు. 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఓటర్ల అవేర్నెస్,ఎన్నికల వేళ ఎలాంటి అక్రమాలకు పాల్పడిన కంప్లైంట్ చేయుటకు సి విజిల్ ఆన్లైన్ మొబైల్ ఆప్ ను ఎలక్షన్ కమిషన్ అందుబాటులో ఉంచిందనీ దానిని ఉపగించుకునే విధంగా ఓటర్లను చైతన్యపరచాలన్నారు.18 సంవత్సరముల వయసు నిండిన యువతి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు.పోలింగ్ సమయంలో విధులు నిర్వహించే అధికారులు అప్రమత్తంగా ఉండాలని. పోలింగ్ రోజున మాక్ పోలింగ్ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో సమస్య తలెత్తినట్లయితే వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు నియోజకవర్గంలో ఎన్నికలు పకడ్బందీగా సజావుగా సాగేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ అనిశెట్టి పూన్నం చందర్, డిప్యూటీ తహాశీల్దార్ కరుణాకర్ రెడ్డి,మండల పంచాయతీ ఆఫీసర్ వివి ఎస్. శాస్త్రి, ఎస్సై మధు బాబు,ముదిగొండ ఇరిగేషన్ ఏఈ ఆర్.వేణుగోపాలరావు,మధిర ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ పి.శ్రీనివాసరావు,ఏసీడిపిఓ బి.వీరభద్రమ్మ ,ఆర్ఐగూగులోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షం వేడుకలు

## పోషణ పక్షంలో భాగంగా అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు, శ్రీమంతాలు



**తిరుమలాయపాలెం, మార్చి 22, ప్రజాజ్యోతి :**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మార్చి 9 నుండి మార్చి 23 వరకు నిర్వహింపబడుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడి ప్రాజెక్టు స్థాయిలో కార్యక్రమాలు నిర్వహింపడం జరిగింది శుక్రవారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్లేడ్ వైద్యాధికారిని డాక్టర్ బి వసుంధర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ప్రస్తుత నీటి ఎద్దడి కారణంగా నీటిని వృధా చేయవద్దని ప్రతి నీటి బిందువు జాగ్రత్తగా కాపాడుకోవాలని సిడిపిఓ త్రిపుర బాలసుందరి వివరించారు. ఆకుకూరలు కలిగే ప్రయోజనాలు ఇలాంటి ఆవశ్యకత గురించి డిపిఓ శ్రీమతి కనకదుర్గ వివరించారు. ప్రతి బిడ్డ బరువు, ఎత్తు, జబ్బ చుట్టు కొలతలు సక్రమంగా తూయాలని పోషణ అభియాన్ డిజిటల్ కోఆర్డినేటర్ బాబు వివరించారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో ఫీడ్ ఎక్సెంటేషన్ ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్న ప్రాసనలు, అక్షరాభ్యాసాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బక్కమ్మ, ప్రసూన, పర్వీన్, లక్ష్మి, నాగమణి పార్వతమ్మ, రత్నకుమారి, ఉపేంద్రమ్మ, పుష్పవతి, సావిత్రి, అంగన్వాడి టీచర్లు పప్పుల కవిత, సాలె ఉమారాణి, మాధురితదితరులు పాల్గొన్నారు.

# కవితపై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్టు చేశారు: ఎంపీ రవిచంద్ర

## న్యాయవ్యవస్థపై సంపూర్ణ విశ్వాసముంది,కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారు: ఎంపీ రవిచంద్ర :



**ఖమ్మం మార్చి 22 ప్రజాజ్యోతి.**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ఢిల్లీలో శుక్రవారం ఎంపీలు నామ,కే.ఆర్.మన్నెలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తప్పుడు కేసు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేసును టీవీ సీరియల్స్ మాదిరిగా రెండేళ్లు సాగదీసి ఎన్నికల వేళ ఇప్పుడు తెరపైకి తెచ్చారని ఈడీ వైఖరిని ఆయన నిశితంగా ఎండగట్టారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఢిల్లీలో లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,మహబూబ్ నగర్ లోకసభ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,ఈడీ 2004 నుండి 2014 వరకు కేవలం 200 కేసులు మాత్రమే నమోదు చేస్తే, 2014 నుండి ఈ 10 సంవత్సరాలలో 2954 పైగా కేసులు పెట్టిందని వివరించారు. ఈ కేసుతో అసలు కవితకు ఎటువంటి సంబంధం లేదని,ఆమె బాధితురాలు మాత్రమే కానీ నిందితురాలు కాదని ఆయన స్పష్టం చేశారు.న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ధర్మం తప్పకుండా గెలుస్తుందని,కడిగిన ముత్యం మాదిరిగా కవిత ఈ కేసును బయటకు వస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ పై అపోహలు వద్దు ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి

**ఖమ్మం మార్చి 22 ప్రజాజ్యోతి**



ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ మరియు కీహెూల్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి , యశోద హాస్పిటల్ సోమాజిగూడ , ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ యొక్క సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మోకాళ్ళకు సంబంధించిన ఆపరేషన్లు సుమారు 15 వేల పైగా చేయడం జరిగిందని దీనిలో 400 రోబోటిక్ సర్జరీలు చేయడం జరిగిందని తెలిపారు . మోకాళ్ళు అరిగిపోతే ఆపరేషన్లు చేస్తే ఎటువంటి ఇబ్బంది ఉండదని అందుకని ప్రజలలో అపోహ పోవాలని మా చిరు ప్రయత్నం అని తెలిపారు . మొదటి రెండు స్టేజీలలో ఇంజక్షన్ సరిపోతుందని అన్నారు . తరవాత రెండు స్టేజీలలో మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ చాలా సక్సెస్ అవుతాయని తెలిపారు . మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల వైద్యాలు అందుబాటులో ఉన్నాయని , లాస్ట్ స్టేజి మాత్రం ఆపరేషన్ మాత్రమే సక్సెస్ అవుతుందని చెప్పారు . రోబోటిక్ సర్జరీ ద్వారా నొప్పి తక్కువ ఉండి , గాటు తక్కువ ఉండి ఫిజియోథెరపీ కూడా చాలా సులువుగా అవుతుందని ప్రముఖ వైద్యులు తెలిపారు .

# కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఓటమికి నాంది!




**ఖమ్మం మార్చి 22 ప్రజా జ్యోతి**
ఆమ్ఆద్మీపార్టీ జాతీయ అధ్యక్షుడు, డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టు మోదీ ఓటమికి నాంది గా వివిధ పక్షాల రాజకీయ నేతలు ధ్వజం ఎత్తారు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లోఆప్ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఇండియా కూటమి, వివిధ రాజకీయ పక్షాల నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు ను నిరశించారు.ప్రజల తరపున పనిచేసే ముఖ్యమంత్రులను అరెస్టు చేయించి, భయోత్పాతంతో పార్లమెంటు ఎన్నికల్లో నెగ్గాలనే పాసిస్టు ఆలోచన తో మోదీ ఉన్నారని నేతలు విమర్శించారు.ఆమ్ఆద్మీపార్టీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆఫ్ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు తొలుత మాట్లాడుతూ 2015నుండిబిజెపి ఎన్నికల పరాబవం సుభరించలేక కేజ్రీవాల్ పట్ల మోదీ కక్షపూరితంగా వ్యావహారిస్తున్నారని సోదాహరణంగా వివరించారు.డిల్లీ లిక్కర్ కుంభకోణం మోదీ అబద్దాల ఫ్యాక్టరీ లో ఉత్పత్తి అయిన కట్టుకథేనని వివరించారు.కేజ్రీవాల్ అరెస్టు మోదీ ఫాసిస్టు రూపానికి పరాకాష్టగా పేర్కొన్నారు.సుప్రింకోర్టు ఆదేశాల మేరకు ఎలెక్టోరల్ బాండ్ల ద్వారా మోదీ అవినీతి బురద బయటపడడంతో దిక్కుతోచని మోదీ దాన్ని మభ్య పెట్టేందుకు ప్రతిపక్ష నేతలపై దాడులు, అరెస్టు లు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి అవినీతి ని కప్పి పెట్టుకోవడానికే, ప్రతిపక్షాల పై ఇడి, సిబిఐ,ఐటీ పేరుతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలను తమ జేబు సంస్థ లు గా బిజెపి మలచుకొని ప్రతిపక్షాలు పై దాడులు చేస్తుందని దుయ్యబట్టారు.అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు మోదీ పిరికి రూపానికి నిదర్శనంగా పేర్కొన్నారు.పిసిసి సభ్యులు,నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మతచాందసవాది మోదీ అధికారం లోనికి మళ్ళీ వస్తే ప్రజాస్వామ్యం అనే మాటకే ఇక అర్థం ఉండదని అన్నారు.బిజెపి ఎలెక్టోరల్ బాండ్లు బయట పెట్టడం లో యస్బిఐ పై ఎవరు వత్తిడి తెస్తున్నారని అన్నారు.కేజ్రీవాల్ అరెస్టు, కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్లు సీజ్ చేయడం లాంటి చర్యలు చూస్తుంటే బిజెపి మోదీని ఓటమిభయం వెంటాడు తుందని ఆయన విమర్శించారు.మోదీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇండియా కూటమి గెలుపు ను ఆపలేరని అన్నారు.సిపిఐయంయల్(ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ళ అదికారంలో ఉన్న బీజేపీ దేశాన్ని సర్వనాశనం చేసింది,ప్రజ లనుమోస పూరితంగా, మాయమాటలు తో మభ్య పెడుతూఅదానీలకు దోచి పెడుతూ మళ్ళీ అదికారంలోనికి రావాలని ప్రయత్నాచేస్తుందని అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్టును ఖండించారు.పాసిస్టు బిజెపిని ఓడించాలని ఇటీవల జరిగిన తమ జాతీయ మహాసభలు తీర్మానం చేసిన విషయం ఆయన గుర్తు చేశారు.సిపిఐ రాష్ట్ర నాయకులు జితేంద్ర రెడ్డి మాట్లాడుతూ అవినీతి లో కూరుకు పోయిన బిజెపి పార్టీ రాజ్యాంగ సంస్థలు ఇడి, సిబిఐ,ఐటీ సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీలు పై కేసులు పెట్టి వేధిస్తుంది, ప్రస్తుతం కేజ్రీవాల్ అరెస్టు ద్వారా బిజెపి పతనం అంచులు చేరుకుందని దుయ్యబట్టారు. తెలంగాణాజనసమితి నగర అధ్యక్షుడు జంగిపల్లిరవి మాట్లాడుతూపేద ప్రజల విద్యా, వైద్యం కోసం పనిచేసిన కేజ్రీవాల్ అరెస్టు అక్రమం అన్నారు.బిజెపి,మోదీ లో పెరుగుతున్న అసహనం ఓటమికి చిహ్నం గా భావించాల న్నారు.సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యస్కే ఖాశీం మాట్లాడుతూ రైతాంగ ఉద్యమాలు అణచివేసిన మోదీ నియంత స్వరూపం కేజ్రీవాల్ అరెస్టు తో పరాకాష్టకు చేరిందని ధ్వజం ఎత్తారు.సభలో ఆఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి సిద్దెల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నేత తాటి వెంకటేశ్వర్లు, పిఓడబ్ల్యు నేత ఝాన్సీ, సిపిఎం నాయకులు విక్రం, కాంగ్రెస్ నాయకులు గోపాల్,యంయల్ నేతలు సివై పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కేజ్రీవాల్ అరెస్టు కు నిరసన తెలిపారు.

## రంజాన్ ఉపవాస సోదరులకు స్వీట్లు పంచిన మల్లెల లక్ష్మణరావు



**ఎర్రుపాలెం, మార్చి 22, ప్రజాజ్యోతి:**
మండల కేంద్రంలోని మసీదులో రంజాన్ ఉపవాసాలు సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లెలు లక్ష్మణరావు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం మొదలైందంటే ఉపవాసాలకూ సమయం ఆసన్నమైనట్టే. రంజాన్ సందర్భంగా లక్షలాది ముస్లింలు 30రోజుల పాటు సూర్యోదయం నుంచి సూర్యాస్త మయం దాకా ఉపవాసం చేస్తారు. వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉంటుంది, దాంతో ముస్లింలు రోజులో దాదాపు 20గంటలపాటు ఆహారం తీసుకోకుండా గడపాల్సి వస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టు కృష్ణ, సూరం శెట్టి రాజేష్, ఎస్కే హుస్సేన్, మిరియాల నాగబాబు, వీర శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవ వేడుకలు




**ఖమ్మం మార్చి 22 ప్రజాజ్యోతి**
ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఖమ్మం పట్టణం లోని మానేర్ లా కళాశాల నందు హిమబిందు ఆధ్వర్యంలో నీటి యొక్క ప్రాధాన్యత గురించి అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరూ నీటి వినియోగం మీద అవగాహనకలిగి ఉండాలని, ఆనాడు నీటి కోసం యుద్దాలు జరిగాయని, నేడు నీటి వృధా ని అరకట్టకుంటే అదే పరిస్థితి వస్తుంది అని అన్నారు. %ణ=% హిమ బిందు మాట్లాడుతూ, నీరు చాలా విలువైన ది అని స్వచ్ఛమైన నీటిని పొందడం ఎంత ప్రాముఖ్యమో, దాని పరిరక్షిచుకోవడం కూడ అంతే బాధ్యత గా భావించాలని, దాని కొరకు సాంకేతిక సహాయం తో నీటిని పొదుపుగా వినియోగించు కునే పయనించాలని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత గా నీటిని పొదుపుగా వాడు కోవాలని, నీటి సమస్య లు లేని ప్రశాంతత ను నెలకొల్పాలని సందేశం తెలియజేసారు. అధ్యాపక బృందం జయప్రకాశ్, రత్నా%శీ%భ, ఖాన్, వారి యొక్క సందేశం తెలియజేసారు. అనంతరం. విద్యార్థులు నీటి యొక్క ప్రాధాన్యత గురించి అవగాహనా ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత జోగుండ్ల శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**తిరుమలాయపాలెం, మార్చి 22, ప్రజాజ్యోతి :**
అంబేద్కర్ ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములమవుదాం గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత జూగుంట్ల. శ్రీనివాసరావు సన్మాన సభలో బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్, నవీన్ నాయక్ అన్నారు. వారు మాట్లాడుతూ జాతీయ అంబేద్కర్ సేవ రత్న అవార్డు, తెలంగాణ రాష్ట్ర దళిత రత్న అవార్డు గ్రహీత జోగుండ్ల శ్రీనివాసరావు మన మధ్యలో ఉండటం మనందరికీ గర్వకారణం అని, అంబేద్కర్ ఆశయాలతో జీవిస్తూ, అంబేద్కర్ ఆశయ సిద్ధి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న దళిత రత్న అవార్డు గ్రహీత శ్రీనివాసరావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు, నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి అంబేద్కర్ స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదిగిన శ్రీనివాస్ అన్నను ఆదర్శంగా తీసుకొని ప్రతి పేద విద్యార్థి క్రమశిక్షణగా చదివి శ్రీనివాసుని ఆదర్శంగా తీసుకొని గొప్ప ఆశయాలతో జీవించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని ఆకాంక్షించారు ఈ సభకి వచ్చిన హెచ్ ఆర్ సి సి ఐ జిల్లా చైర్మన్ సిహెచ్ కనకయ్య, హెచ్ ఆర్సిసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన శ్రీనివాస్ కు ప్రత్యేక వందనాలు జై భీములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము మహేష్, కొమ్ము శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గజ్జెల్లి వెంకన్న

ఖమ్మం మార్చి 22 ప్రజా జ్యోతి. తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన.గజ్జెల్లి వెంకన్న ఎన్నికయ్యారు. ముఖ్యంగా రాష్ట్రంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి. ఆర్థిక శాఖ మరియు విద్యుత్ శాఖ శ్రీ మల్లు బట్టి విక్రమార్క .వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ మరియు ఇన్ఫర్మేషన్ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు వారి సహకారంతో రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం పాటుపడతామని ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని చేరవేర్చే విధంగా మేము పని చేస్తామని ఈ కార్యక్రమంలో డాక్టర్ లింగంపల్లి దయానంద్ సింగిరాల వెంకట్ స్వామి దేవరకొండ శ్రీనివాసరావు శ్రీరాముల రాజశేఖర్ పగిడి పాల వెంకన్న ఆవుదుర్తి మల్లికార్జున్ మావునూరి శ్రీనివాస్ గజ్జెలి నాగార్జున. పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం

## శ్రీ రాజసాయి ఆలయ చైర్మన్: జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి



**పెనుబల్లి, మార్చి 22(ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని పల్లపోతుల సావిత్రి రామకృష్ణారావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మంగళవారం శ్రీ రాజసాయి మందిరం వియం బంజర వారి ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కాలేజ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే మెగా కంటి వైద్య శిబిరం మరియు ఉచిత ఆపరేషన్లు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది కట్టి సమస్యతో బాధపడే వారికి చికిత్స నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు., కంటిఆపరేషన్ అవసరమైన 125 మందిని గుర్తించి వారిని రెండు దఫాలుగా ఖమ్మం మెడికల్ కాలేజీకి తరలించబడునని, నేడు బస్సులో 50 మందిని ఖమ్మం ఆపరేషన్ నిమిత్తం తరలించినారనీ, శిబిర నిర్వాహకులు శ్రీరాజసాయి మందిరం వి.ఎం. బంజర చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె సాయి అభి, డాక్టర్ కె.సాయి అభినందన్, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ మానస, డాక్టర్ సదానందం, పెనుబల్లి ఆప్తాల లిస్ట్ కే ప్రశాంత్, బి వాసు, జి గోపి, ఎన్ సైదమ్మ, మౌనిత కుమారి, వంగ నిరంజన్ గౌడ్, ఎస్.కె చాంద్ సాబ్, శ్రీను, నరసింహారావు, భీమిరెడ్డి శ్యామల, శిరీష, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యులందరి ఐక్యతతో అభివృద్ధి బాటలో కారేపల్లి సొసైటీ

## - రైతుకు అందుబాటులో సేవలు - సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు



**కారేపల్లి, మార్చి 22 ప్రజా జ్యోతి :** కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం ఐక్యంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం సంఘం మహాజన సభ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సొసైటీ అవరణంలో జరిగింది. సొసైటీ పాలకవర్గం ఐక్యంగా రైతుకు సేవలందించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో జరిగిన ఈ మహాసభలో చైర్మన్ దుగ్గినేని మాట్లాడుతూ గడిచిన నాగేండ్లలో సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల్లో వృద్ధి సాధించిందన్నారు. గతేడాది 35.81 లక్షలు లాభాలు గడిరచిందన్నారు. 2020 ఫిబ్రవరి లో అధికారం చేపట్టిన పాలకవర్గం సంఘంలో సభ్యులను 5698 రూ.176.62 లక్షల వాటాధనం నుంచి 6493 మందితో రూ. 196.80 లక్షలకు పెంచుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం రుణాలు తీసుకున్న రైతులు 3914 మంది ఉన్నారన్నారు. 2020లో రైతులకు రూ.1701.57 లక్షల ఇవ్వగా 2024 వరకు రూ. 1908.27 లక్షలకు పెంచామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి రైతు సేవకు అంకితమవుతున్నామన్నారు. రైతులు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ, రుణమాఫీ మాఫీ అర్హత పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, బానోత్ హిరాలాల్, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్ అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం ప్రతినిధి మార్చి 22 ప్రజా జ్యోతి టిఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం (13) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఒ వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఒ వికాస్, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

## - ద్విచక్ర వాహనాదరులపై కేసులు నమోదు - కారేపల్లి ఎస్సై.రాజారాం



**కారేపల్లిమార్చి 22, ప్రజా జ్యోతి :** నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడుపుతున్న వాహనాలపై కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,పలు వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా,ఉద్దేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ తొలగించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై 420 కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు.చలానాల నుండి తప్పించుకోవడంతో పాటు పోలీసులు గుర్తించకుండా ఉండేందుకురిజిస్ట్రేషన్ నంబర్లోని టీఎస్,ఏపీ అక్షరాలతో పాటు చివరి రెండు నంబర్లు కనిపించకుండా స్టిక్కర్స్,ప్లాస్టర్స్,మాస్కు వేస్తున్నారని,కొన్ని వాహనాలకు ముందు నంబర్ ప్లేట్ సరిగా ఉన్నప్పటికీ వెనుక నంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని అన్నారు.ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని వారిపై కేసులను బుక్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నాయుడు సత్యనారాయణగౌడ్‌ని అభినందించిన కందిమళ్ల

**ముదిగొండ మార్చి 22(ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ప్రకటించిన నామినేటెడ్ పదవులు నియమాకంలో హస్తకళల అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ గా తన అన్నయ్య నాయుడు సత్యనారాయణగౌడ్ ఎంపిక కావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాదులో నాయుడు సత్యనారాయణగౌడ్ నివాసంలో యడవల్లి మాజీ ఎంపిటిసి,కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు కందిమళ్ల వీరబాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శుభాకాంక్షలు చెప్పే శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కోడిపందాల స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

పెనుబల్లి, మార్చి 22, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న వియం బంజర ఎస్ఐ వి. వెంకటేష్ తన సిబ్బందితో కోడిపందాల స్థావరం దాడి చేసి 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, 4000 రూపాయల నగదు, 3 మోటర్ సైకిల్ లను స్వాధీనపరచుకొని పంచనామ నిర్వహించి కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



